క్లుప్తంగా

బాధ్యతల స్వీకరణ



ఏసీపీ రంగస్వామికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న డిటెక్టివ్ సీఐ రాంరెడ్డి

షాద్‌నగర్‌రూరల్: షాద్‌నగర్ డిటెక్టివ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా రాంరెడ్డి మంగళవారం బాధ్యతలను స్వీకరించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆయన ఏసీపీ రంగస్వామిని మర్యాద పూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. హైదరాబాద్ సిటీలో సీఐగా పని చేసిన రాంరెడ్డిని షాద్‌నగర్ డిటెక్టివ్ సీఐగా బదిలీచేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో ఇక్కడ డిటెక్టివ్ సీఐగా పని చేసిన భరత్‌కుమార్ గచ్చిబౌలి మహిళా పీఎస్‌కు బదిలీ అయ్యారు. నూతన డిటెక్టివ్ సీఐ రాంరెడ్డికి పట్టణ సీఐ ప్రతాప్‌లింగం పుష్పగుచ్ఛాన్ని అందజేసి స్వాగతం పలికారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

షాద్‌నగర్: సీఎంఆర్‌ఎఫ్ పేదలకు భరోసానిస్తోందని షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. మంగళవారం ఆయన బాధితులకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులంతా ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఎంఎస్ నట్‌రాజన్, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు విశ్వం, ఎంపీపీ ఖాజా ఇద్రీస్ అహ్మద్, సర్వర్‌పాషా, కిషోర్, శ్రీనివాస‌గౌడ్, దేవేందర్ యాదవ్ పాల్గొన్నారు.

పట్టణ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

మున్సిపల్ చైర్మన్ నరేందర్



డ్రైనేజీ పనులు ప్రారంభిస్తున్న నరేందర్

షాద్‌నగర్: పట్టణ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్ అన్నారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని 27వ వార్డు వెంకటేశ్వర కాలనీలో కౌన్సిలర్ జూపల్లి కౌసల్య ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ.. పట్టణ అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శంకర్, శేఖర్, చెట్ల నర్సింహ, లక్ష్మణ్ నాయక్, ఉమా ప్రసాద్, రాఘవేందర్, గంధం శేఖర్, సుదర్శన్‌గౌడ్, గోపాల్‌గౌడ్, వెంకటేశ్ పాల్గొన్నారు.

యూజీడీ పనులు ప్రారంభం



పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్ అశ్విని

శంకర్‌పల్లి: దొంతాన్‌పల్లి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని సర్పంచ్ అశ్విని అన్నారు. మంగళవారం ఆమె హెచ్ఎంటీఏ రూ.10లక్షల నిధులతో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అజీజ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రేపటి నుంచి పశువులకు టీకా

తలకొండపల్లి: మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ఈ నెల 3వ తేదీ నుంచి 31వరకు పశువులకు గాలికుంటు నివారణ టీకాలతో పా టు, లంపి స్కిన్ జబ్బుల నివారణ మందు లు వేయనున్నట్లు పశువైద్యాధికారి శంకర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

గాలికుంటు నివారణ టీకా పంపిణీ

మంచాల: గ్రామాల్లో పాడి పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పక వేయించాలని మండల పశు వైద్యాధికారి డాక్టర్ సుధారెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఆగాపల్లిలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు.

ఆస్పత్రులకు సుస్తీ

- ఓపీకే పరిమితమవుతున్న దవాఖానాలు
- షాబాద్‌లో పలుపోస్టులు ఖాళీ
- కొందుర్గులో నిరుపయోగంగా మారిన ల్యాబ్
- సీజనల్ వ్యాధులతో ఇబ్బంది పడుతున్న రోగులు

సాక్షి విజిట్

చేవెళ్ల: పేరుకే పెద్దాస్పత్రి కాని ఇక్కడ కేవలం సాధారణ పీహెచ్‌సీలో అందించే వైద్యసేవలే అందుబాటులో ఉంటున్నాయి. 'సాక్షి' విజిట్‌లో చేవెళ్ల మండలకేంద్రంలోని ఏరియా ఆస్పత్రిని సందర్శించారు. ఆసుపత్రిలో కేవలం ఓపీ పేషెంట్లను మాత్రమే పరీక్షిస్తున్నారు. ఇక్కడ ప్రతీ రోజు 200లకు పైగా ఓపీ ఉంటుంది. వర్షాకాలం కావటంతో జలుబు, జ్వరం, కాళ్లనొప్పులు, డయేరియా తదితర సమస్యలతో బాధపడుతున్న రోగులు ఎక్కువగా వస్తున్నట్లు వైద్యులు తెలిపారు. ఇన్‌పేషంట్ల సంఖ్య తక్కువగా ఉంటుందన్నారు. దీంతో వార్డులో బెడ్‌లు ఖాళీగానే ఉన్నాయి. ల్యాబ్‌కు ప్రత్యేక గదులకు లేక పోవడంతో కిటికీలోంచే శాంపిల్స్ తీసుకుంటున్నారు. ఆసుపత్రిలో ఎక్సరే విభాగం ఉన్నా టెక్నీషియన్ లేరు. అసిస్టెంట్ టెక్నీషియన్ సాయంతో పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఆస్పత్రిలో కేవలం డెలివరీ పేషెంట్స్ మాత్రమే అడ్మిట్ అవుతున్నారు. ఇతర పేషంట్లు వచ్చినా కేవలం సైలైన్ పెట్టుకుని వెళ్లిపోయేవారివే కనిపిస్తున్నాయి. ఏరియా ఆస్పత్రి పేరుకు మాత్రమే గొప్ప ఇక్కడ ప్రత్యేక వైద్య సేవలు అందడం లేదని రోగులు వాపోతున్నారు.



చేవెళ్ల: ఏరియా ఆస్పత్రిలో ఇన్‌పేషెంట్లు లేక ఖాళీగా ఉన్న బెడ్లు

ల్యాబ్ ఉన్నా.. పరీక్షలు సున్నా...

కొందుర్గు: కొందుర్గు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో కొందుర్గు, జిల్లేడ్ చౌదరిగూడ రెండు మండలాలు, 46 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ప్రతిరోజు దాదాపు 200 వరకు రోగులు ఓపీకి వస్తుంటారు. సరిపడ సిబ్బంది లేరు. 'సాక్షి' విజిట్ చేయగా ఆసుపత్రిలో రోగుల ఆవేదన వ్యక్తం చేశారు. తాము వివిద గ్రామాల నుంచి చికిత్స కోసం ఆసుపత్రికి వస్తే ఇక్కడ సిబ్బంది సరిగ్గా లేరని వాపోతున్నారు. 24/7 పీహెచ్‌సీలో 4 గురు స్టాఫ్ నర్సులు ఉండాలి. కాని ఇక్కడ ఎవరూ లేరు. దీంతో షాద్‌నగర్ నుంచి స్టాఫ్ నర్స్ మాధవి డిప్యూటేషన్‌పై వచ్చి విధులు నిర్వహిస్తున్నారు. ఎంపీహెచ్‌ఓ వినోద్, సీహెచ్‌ఓ పద్మ, ల్యాబ్ టెక్నీషన్ పరమేష్ డిప్యూటేషన్‌పై వెళ్లారు. దీంతో ల్యాబ్‌లో అన్ని సౌకర్యాలు ఉన్నా మూతపడింది. రోగులకు పరీక్షలు చేయించుకోవాలంటే ప్రైవేటు ల్యాబ్‌లకు వెళ్లాల్సిందే. కేవలం మంగళవారం నిర్వహించే ఆరోగ్య మహిళలకు సంబందించిన పరీక్షలు కొండాపూర్ ఏరియా ఆసుపత్రికి పంపించి రిపోర్టులు తెప్పిస్తామని మండల వైద్యాధికారి డాక్టర్ అమ్రిత జోసెఫ్ తెలిపారు.



టెక్నీషియన్ లేక తెరుచుకోని ల్యాబ్

పోస్టులు ఖాళీ..

షాబాద్: గ్రామాలలో సీజనల్ వ్యాదులు ప్రజలను వెంటాడుతున్నాయి. మండల కేంద్రంలో ఉన్న రెండుప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో డాక్టర్లు, సిబ్బంది సరిగా లేకపోవడంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారు. షాబాద్ ఆస్పత్రిలో పనిచేస్తున్న ఇందిరా ప్రియదర్శిణి, కవిత డిప్యూటేషన్‌లో ఉన్నారు. షాబాద్‌కు మొయినాబాద్ నుంచి ఒక్క డాక్టర్‌ను పంపించారు. యూనాని డాక్టర్ పోస్టులు రెండు, నాలుగు ఏఎన్ఎం పోస్టులు ఖాళీగానే ఉన్నాయి. గ్రామీణ ప్రాంతంలోని ప్రాథమిక ఆస్పత్రుల్లో ఇద్దరు వైద్యులు ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని ఓ వైపు జిల్లా అధికారులు చెబుతుంటే... మరోవైపు షాబాద్‌లో ఉన్న ఇద్దరు డాక్టర్లను డిప్యూటేషన్లో ఉన్నారు. ఉన్న వైద్యులు ఉదయం 11 గంటలకు వచ్చి మధ్యాహ్నం 2 గంటలకే వెళ్లిపోతుండడంతో వైద్యం అందక ఇబ్బంది పడుతుఉన్నారు. మండల పరిధిలోని చందనవెల్లి, షాబాద్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఒక డాక్టర్ అందుబాటులో ఉన్నారు. ఇప్పటికైనా ఉన్నాతాధికారులు దృష్టి సారించి వెంటనే షాబాద్‌కు ఆస్పత్రికి వైద్యులను నియమించాలని కోరుతున్నారు. ప్రస్తుతం రోగులకు అన్ని మందులు అందుబాటులో ఉన్నాయి. రక్తం, మూత్రం పరీక్షలు చేస్తున్నారు. బీపీ, షుగర్, దగ్గు, జ్వరంకు సంబంధించిన మందులు ఉన్నాయి. కుక్కకాటు, పాము కాటుకు మందులు ఆస్పత్రిలో ఉన్నాయని డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు.



రోగులకు మందులు రాసిస్తున్న వైద్య సిబ్బంది

మందులు ఇవ్వడం లేదు



రోగంతో ఆస్పత్రికి వస్తే సిబ్బంది బెదిరిస్తున్నారు. మందులు సక్రమంగా ఇవ్వడం లేదు. సూదులు ఇయ్యమంటే.. మాత్రలు ఇచ్చి పంపిస్తున్నారు. ఆస్పత్రికి వచ్చే సరైన వైద్యం అందించేలా అధికారులు చూడాలి. పేదలకు మెరుగైన వైద్యం అందించాలి.

– మల్లయ్య, రోగి, అంతారం, షాబాద్

గోలీలు ఇచ్చి పంపుతారు



మేము వివిధ గ్రామాల నుంచి చికిత్స కోసం ఆసుపత్రికి వస్తే రెండు మందు గోలీలు ఇచ్చి పంపుతున్నారు. ఒంటి నొప్పులతో విపరీతంగా బాధపడుతున్నాను. రక్త పరీక్షలకు ప్రైవేటులో చేయించుకో అంటున్నారు.

– ఎల్లప్ప, రావిర్యాల, జిల్లేడ్ చౌదరిగూడ

నేడు ఎమ్మెల్యే పర్యటన

కొందుర్గు: జిల్లేడ్ చౌదరిగూడ మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో బుధవారం ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ పర్యటించనున్నట్లు సయ్యద్ హఫీజ్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎదిర, చౌదరిగూడలో రైతువేదిక ప్రారంభోత్సవం, ముష్టిపల్లి, జిల్లేడ్ గ్రామంలో నూతన పంచాయతీ భవనాలకు శంకుస్థాపన చేయనున్నట్లు ఆయన చెప్పారు.

నేడు చేవెళ్ల సర్వసభ్య సమావేశం

చేవెళ్ల: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం చేవెళ్ల మండల సర్వసభ్యసమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీపీ విజలక్ష్మీరెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గంటలకు నిర్వహించే ఈ సమావేశానికి ఎమ్మెల్యే కాలె యాదయ్య హాజరవుతారని డివిజన్, మండల అధికారులు, అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరవ్వాలని కోరారు.

హక్కుల సాధనకు ఐక్య ఉద్యమం

మాదాసి కురువ సంఘం షాద్‌నగర్ అధ్యక్షుడు వితలయ్య

షాద్‌నగర్: హక్కుల సాధనకు ఐక్యంగా ఉద్యమిద్దామని మాదాసి కురువ సంఘం షాద్‌నగర్ అధ్యక్షుడు వితలయ్య అన్నారు. మండల పరిధిలోని మధురాపూర్ గ్రామంలో మంగళవారం సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వితలయ్య మాట్లాడుతూ.. ఎస్సీ కులధృవీకరణ పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఎన్నో ఏళ్లుగా పోరాటం చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా కంకల వితలయ్య, ఉపాధ్యక్షుడిగా శ్రీశైలం, ప్రధాన కార్యదర్శిగా శివకుమార్, సంయుక్త కార్యదర్శిగా శశికుమార్, కోశాధికారిగా ప్రశాంత్, గౌరవాధ్యక్షులుగా మల్లయ్య, సాయిలు, జంగయ్య, వెంకటయ్య, సభ్యులుగా శివరాములు, బాలకృష్ణ, లక్ష్మయ్య, మధు, జంగయ్య, శివలింగం, శ్రీశైలం, పర్వతాలు, శేఖరయ్య, వెంకటయ్య, తదితరులను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండ వెంకటేశ్, బీరప్ప తదితరులు పాల్గొన్నారు.

పట్టణాలకు దీటుగా పల్లెలు

- గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు
- షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

నందిగామ: సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవతో పట్టణాలకు దీటుగా పల్లెలను అభివృద్ధి చేస్తున్నామని షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. మండల పరిధిలోని మొత్కులగూడ, ఈదులపల్లి, మొదళ్లగూడ, మామిడిపల్లి, శ్రీనివాసులగూడ, వీర్లపల్లి, అప్పారెడ్డిగూడ గ్రామాలలో ఎమ్మెల్యే మంగళవారం సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, మిషన్ భగీరథ నీరు, పల్లె ప్రకృతి వనాలు, శ్మశాన వాటికలు, క్రీడా మైదానాలు, హరితహారం కార్యక్రమంలో ప్రతీ గ్రామాన్ని పచ్చదనంగా తయారు చేస్తున్నామని గుర్తుచేశారు. గ్రామాల్లో మిగిలిపోయిన పనులను గుర్తించి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. మొత్కులగూడ గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ ఈట గణేశ్, చేగూరు పీఏసీఎస్ చైర్మన్ అశోక్, సర్పంచులు వెంకట్‌రెడ్డి, అశోక్, కుమార్, ఎల్లమ్మ, నర్సింహ, కవిత, చంద్రారెడ్డి, ఎంపీటీసీ సభ్యుల సంఘం మండల అధ్యక్షురాలు కాట్న లత, నాయకులు వీరేందర్ గౌడ్, శ్రీశైలం, నర్సింహ, రమేశ్, శ్రావణ్ కుమార్, పీఏసీఎస్ డైరెక్టర్ ముత్యాల నర్సింహ, శ్రీనివాస్, బేగ్ తదితరులు పాల్గొన్నారు.



మొత్కులగూడ పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

దివ్యాంగులకు ఉచిత బస్‌పాస్‌లు



బస్‌పాస్‌లు అందజేస్తున్న సర్పంచ్ శాంత

శంకర్‌పల్లి: దివ్యాంగులకు బస్‌పాస్ సౌకర్యం కల్పించేందుకు ముందుకు వచ్చిన దాత ఎండీ ఆసిఫ్ సేవలు అభినందనీయమని కొత్తపల్లి సర్పంచ్ శాంత అన్నారు. మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు ఎండీ ఆసిఫ్ 50 మంది దివ్యాంగులకు సొంత ఖర్చుతో బస్‌పాస్‌లు అందజేశారు. మంగళవారం వీరికి హైదరాబాద్ డిపో మేనేజర్ శ్రీరాములు, సర్పంచ్ శాంత దివ్యాంగులకు బస్‌పాస్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సింహాచారి, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎండీ మజహార్, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించండి



మొయినాబాద్ ఎంపీడీఓ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికుల వంటా-వార్పు

సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దేవేందర్

మొయినాబాద్‌రూరల్: పంచాయతీ కార్మికుల సమస్యలు ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మెకు సంఘీభావంగా ఆయన పాల్గొని వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 28 రోజులుగా ప్రభుత్వం సమ్మె చేస్తున్నా పట్టించుకోకపోవడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికుల సమస్యలను పరిష్కరించకుంటే అసెంబ్లీ సమావేశాల సమయంలో అసెంబ్లీ ఎదుట ధర్నా చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు రత్నం, పంచాయతీ కార్మికుల మండల అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, నాయకులు సుధాకర్, ప్రమీళ, భారతమ్మ పాల్గొన్నారు.

సీఎం ఆర్టీసీ ఉద్యోగుల పక్షపాతి

మిథాని డిపో టీఎంయూ నాయకులు

ఆమనగల్లు: ముఖ్యమంత్రి కేసీఆర్ ఆర్టీసీ ఉద్యోగుల పక్షపాతి అని మిథాని ఆర్టీసీ డిపో టీఎంయూ నాయకులు ఉడతల వెంకటయ్య, ఎండీ.మజీద్, రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం హర్షదాయకమని వారు అన్నారు. ఆమనగల్లు పట్టణంలో మంగళవారం వారు మాట్లాడుతూ.. టీఎస్ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడంతో పాటు వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించేవిధంగా సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారని అన్నారు.

చారిత్రాత్మకమైన నిర్ణయం..

తలకొండపల్లి: ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడానికి సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమైందని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రేణు రెడ్డి అన్నారు. మంగళవారం గట్టుఇప్పలపల్లిలో ఆయన మాట్లాడారు. ఈ నిర్ణయంతో రాష్ట్ర వ్యాప్తంగా 42వేల మంది ఆర్టీసీ కార్మికులకు మేలు జరుగుతుందని అన్నారు.

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ డాక్టర్ విజయకుమార్



కదనభేరి సభకు వెళ్తున్న బస్సులకు జెండా ఊపుతున్న నాయకులు

షాద్‌నగర్‌రూరల్: రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమయిందని బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ డాక్టర్ విజయకుమార్ అన్నారు. మంగళవారం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన తెలంగాణ విద్యార్థి కదనభేరి సభకు ఏబీవీపీ రాష్ట్ర నాయకుడు పుట్నాలసాయికుమార్ ఆధ్వర్యంలో ఏబీవీపీ నాయకులు తరలివెళ్లారు. వీరి బస్సులకు విజయ్‌కుమార్ జెండా ఊపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... విద్యార్థుల స్కాలర్‌షిప్స్, ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉండడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్పొరేట్ కళాశాలల యాజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రులను దోచుకుంటున్నాయని ఆరోపించారు. ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, కళాశాలల్లో ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించే వరకు పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ శంషాబాద్ జిల్లా కన్వీనర్ మహేశ్, షాద్‌నగర్ వ్యవస్థ ఇన్‌చార్జి ప్యాట అశోక్, ఏబీవీపీ పూర్వ నాయకులు శ్రీవర్దన్‌రెడ్డి, ఏపీ.మిథున్‌రెడ్డి, పాలమూరు విష్ణువర్దన్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, విజయభాస్కర్, భానుప్రసాద్, సందీప్, నవీన్, మహేశ్, మల్లేశ్, సురేశ్, శ్రీకాంత్, సాయిరాం, రాజేశ్, వంశీ, హరిప్రసాద్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ పటిష్టతకు కృషి చేయాలి

పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్

కేశంపేట: పార్టీ పటిష్టం చేసేందుకు నాయకులు నిరంతరం పని చేయాలని పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ అన్నారు. మండల పరిధిలోని తొమ్మిదిరేకుల, లింగంధన గ్రామాల్లో మంగళవారం కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశాలను నిర్వహించారు. ఆయా గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో పాల్గొన్న శంకర్ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వీరేశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వర్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు రూప్లా నాయక్, శ్రీధర్‌రెడ్డి, రావుల పెంటయ్య, తుమ్మల గోపాల్, భాస్కర్‌గౌడ్, కరుణాకర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.



శంకర్‌కు స్వాగతం పలుకుతున్న తొమ్మిదిరేకుల గ్రామస్తులు

'మణిపూర్'పై ప్రధాని మౌనం వీడాలి



శాంతి ర్యాలీ నిర్వహిస్తున్న క్రైస్తవులు

మెథడిస్ట్ సంఘం జిల్లా అధికారి విజయరత్నం

- మొయినాబాద్‌లో శాంతి ర్యాలీ, అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి నిరసన

మొయినాబాద్: దేశంలో ప్రజాస్వామ్యం ఉందా...! రాజ్యాంగం అమలవుతుందా...! ప్రభుత్వాల ఇష్టారాజ్యం నడుస్తుందా..? మణిపూర్ ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ మౌనం వీడాలని మెథడిస్ట్ సంఘం జిల్లా అధికారి విజయరత్నం డిమాండ్ చేశారు. మణిపూర్ ఘటనకు నిరసనగా మంగళవారం మొయినాబాద్‌లో మెథడిస్ట్ సంఘం ఆధ్వర్యంలో క్రైస్తవులు శాంతి ర్యాలీ నిర్వహించారు. మెథడిస్ట్ చర్చి నుంచి మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తావరకు ర్యాలీగా వెళ్లి అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. అక్కడి నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టి తహసీల్దార్ అశోక్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణిపూర్‌లో జరిగిన ఘటనలపై దేశమంతా చలిస్తుంటే అక్కడి రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం నోరు మెదపకపోవడం సరికాదన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు షాబాద్ దర్శన్, ఫాస్టర్లు సునీల్‌కుమార్, డానియేల్, ఇమానియేల్, సాంసన్, సుధాకర్, ప్రియరాజ్, నెల్సన్, సమృద్ధి, అశోక్, శ్రీధర్, లక్ష్మణ్, విమల్, నవీన్, విజయ్‌రాజ్, ప్రవీణ్‌కుమార్, రాహుల్, ప్రభుచరణ్ తదితరులు పాల్గొన్నారు.

మెట్రో విస్తరణతో పట్టణాభివృద్ధి

షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ నరేందర్

షాద్‌నగర్: మెట్రో విస్తరణతో షాద్‌నగర్ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, వైస్ చైర్మన్ ఎంఎస్ నట్‌రాజన్ అన్నారు. సోమవారం నిర్వహించిన మంత్రివర్గ సమావేశంలో షాద్‌నగర్ వరకు మెట్రో మార్గం విస్తరించాలని నిర్ణయం తీసుకోవడంతో మంగళవారం పట్టణంలో బీఆర్ఎస్ నేతలు సంబురాలు నిర్వహించారు. చౌరస్తాలో టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నరేందర్, నట్‌రాజన్‌లు మాట్లాడుతూ... షాద్‌నగర్ నియోజకవర్గం పారిశ్రామికంగా, వ్యాపార పరంగా దినదినాభివృద్ధి చెందుతోందన్నారు. హైదరాబాద్ నుంచి షాద్‌నగర్ వరకు మెట్రో మార్గం విస్తరించే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం హర్షనీయమన్నారు. వ్యాపారులు, విద్యార్థులు, ఉద్యోగులకు మేలు చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు వెంకట్‌రాంరెడ్డి, మన్నె నారాయణ, లక్ష్మీనర్సింహారెడ్డి, లక్ష్మణ్ నాయక్, ఈగ వెంకట్‌రాంరెడ్డి, చింటు, జూపల్లి శంకర్, నందకిషోర్, పిల్లి శేఖర్, జీటీ శ్రీనివాస్, బాలు నాయక్, రవీందర్‌రెడ్డి, సాయి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ నాయకుల సంబురాలు